Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 7 ] AMARAVATI, TUESDAY, FEBRUARY 5, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 5th February, 2019.

## L. A. Bill No. 7 of 2019

### A BILL FURTHER TO AMEND THE FACTORIES ACT,1948 IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.

Be it enacted by the Andhra Pradesh State Legislature in the Seventieth Year of the Republic of India, as follows:-

**1.** (1) This Act may be called the Factories (Andhra Pradesh Amendment) Act, 2019. Short title and commencement

(2) It shall come into force on such date as the State Government may, by notification, in the Andhra Pradesh Gazette, appoint.

**2.** In the Factories Act, 1948 (hereinafter referred to as the Principal Act), in section 64. Amendment of section 64. Act No.63 of 1948.

**(1)** for sub-sections (2) (3) and (4), the following sub-sections shall be substituted, namely,-

"(2) The following adult workers are exempted from provisions of Sections 51, 52, 54, 55 and 56 subject to limits specified in sub-section (4)

(a) Workers engaged on urgent repairs,

(b) Workers engaged in work in the nature of preparatory or complementary work which must necessarily be carried on outside the limits laid down for the general working of the factory,

(c) Workers engaged in work which is necessarily so intermittent that the intervals during which they do not work while on duty ordinarily amount to more than the intervals for rest required by or under section 55,

(d) Workers engaged in any work which for technical reasons must be carried on continuously,

(e) Workers engaged in making or supplying articles of prime necessity which must be made or supplied every day,

(f) Workers engaged in a manufacturing process which cannot be carried on except during fixed seasons,

(g) Workers engaged in a manufacturing process which cannot be carried on except at times dependent on the irregular action of natural forces,

(h) Workers engaged in engine-rooms or boiler-houses or in attending to power-plant or transmission machinery,

(i) Workers engaged in the printing of newspapers, who are held up on account of the breakdown of machinery,

Explanation.- In this clause the expression "newspapers" has the meaning assigned to it in the Press and Registration of Books Act, 1867 (Act No.25 of 1867);

(j) Workers engaged in the loading or unloading of railway wagons or lorries or trucks,

(k) Workers engaged in any work, which is notified by the State Government in the Andhra Pradesh Gazette as a work of national importance,

(l) Workers engaged in any work in factories located in Special Economic Zones and Export Promotion Zones.

(3) The State Government or, subject to the instructions of the State Government, the Chief Inspector, may by written order exempt, on such conditions as it or he may deem expedient, any or all of the adult workers in any factory or group or class or description of factories from any or all of the provisions of Sections 51, 52, 54, 55 and 56 on the ground that the exemption is required to enable the factory or factories to deal with an exceptional pressure of work.

(4) Exemption granted under sub-sections (2) and (3) shall be subject to the following conditions, namely:-

(a) The total number of hours of work, including overtime, in any day shall not exceed twelve hours,

(b) The spread over, inclusive of intervals of rest, shall not exceed thirteen hours in any one day,

(c) The total number of hours of work in any week, including overtime, shall not exceed sixty two hours,

(d) No worker shall be allowed to work overtime, for more than seven days at a stretch,

(e) The total number of hours of overtime work in any month shall not exceed fifty hours.

Explanation: for the purpose of the clause 'Month' means Calendar month.".

**(2).** Sub-section (5) shall be omitted.

**3.** In the Principle Act, in section 65, sub-sections (2) and (3) shall be omitted. Amendment of section 65.

**4.** In the Principle Act, in section 66, in sub-section *(1),* in clause *(b),* for the existing proviso, the following provisos shall be substituted, namely :— Amendment of section 66.

"Provided that the women workers may be required or allowed to work even between the hours of 7.00 p.m. and 6.00 a.m. in any factory in which adequate safety, security measures and other safeguards as may be notified by the State Government are ensured. The safety and security measures shall include provision of night crèches and ladies' toilets, adequate protection of their dignity, honour and safety, protection from sexual harassment, and their transportation between factory premises and the doorstep of their residence.

Provided further that no woman worker shall be allowed to work between hours of 7.00 p.m. and 6.00 a.m. in any factory during a period of sixteen weeks before and after her childbirth, of which at least eight weeks shall be before the expected childbirth, and for such additional period, if any, as specified in the medical certificate stating that it is necessary for the health of the woman worker or her child"

## STATEMENT OF OBJECTS AND REASONS

The Factories Act was enacted in 1948 with an objective to ensure Safety, Health and Welfare of the workers employed in factories. The Act has been amended in the years 1949, 1950, 1951, 1954, 1970, 1976 and latest in 1987.

There have been several developments over the last twenty years ever since the last amendment was made which include changes in the manufacturing practices and emergence of new technologies, changes in demographic pattern in employment, ratification of International Labour Organisation Conventions, Judicial decisions, demand from industry, Recommendations of the various Committees, etc.

In order to give effect to those changes, a comprehensive Factories (Amendment) Bill, 2014 including the amendments presently proposed to sections 64 and 65 of the said Act, was introduced in the Lok Sabha on 7th August, 2014. The said Bill was referred to the Department-related Parliamentary Standing Committee on Labour for examination which presented its Report on the said Bill on 22nd December, 2014 to Parliament, which is under examination. Factories (Amendment) Bill, 2016 including the amendments proposed to sections 64 and 65 of the Factories Act, 1948 Act, was introduced in the Lok Sabha.

Since consideration and passing of the aforesaid Bill in Parliament may take some more time, with a view to encourage the manufacturing sector and to facilitate ease of doing business so as to enhance employment opportunities, it has been decided to amend sections 64 and 65 of the Factories Act, 1948 to enhance the total number of hours of work on overtime.

It is also decided to amend section 66 of Factories Act, 1948 to provide for working of women workers in the night shift with adequate safety, security measures and safeguards.

The salient features of the Factories (Andhra Pradesh Amendment) Bill, 2018 *inter alia* are to—

*(a)* enhance the limit of overtime hours from the present limit of fifty hours *per* quarter to fifty hours *per* month under section 64;

*(b)* removing the requirement of notifying exempted factories by State Government;

*(c)* bringing exceptional pressure of work provision from section 65 to 64 so as to maintain uniformity;

*(d)* to allow employment women workers between 7 p.m. and 6 a.m. also provided certain safeguards for night employment of women workers;

The Bill seeks to achieve the above objects.

**PITHANI SATYANARAYANA**
MINISTER FOR LABOUR EMPLOYMENT
TRAINING AND FACTORIES

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.**

The Factories (Andhra Pradesh Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor to reserve the Bill for the consideration and assent of the President under Article 254(2) of the Constitution of India.

**PITHANI SATYANARAYANA**
MINISTER FOR LABOUR EMPLOYMENT
TRAINING AND FACTORIES.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, ఫిబ్రవరి నెల, 5వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 7వ శాసనసభ బిల్లు

**ఫ్యాక్టరీల చట్టము, 1948ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు వర్తింపజేయుటలో ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఫ్యాక్టరీల (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

64వ పరిచ్ఛేదమునకు సవరణ.
1948లోని 63వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఫ్యాక్టరీల చట్టము, 1948 యొక్క 64వ పరిచ్ఛేదములో,-

(1) ఉపపరిచ్ఛేదములు (2), (3) మరియు (4) లకు బదులుగా ఈ క్రింది ఉపపరిచ్ఛేదములను ఉంచవలెను, అవేవనగా,-

"(2) ఈ క్రింది వయోజన పనివారు ఉపపరిచ్ఛేదము (4)లో నిర్దిష్టపరచబడిన పరిమితులకు లోబడి పరిచ్ఛేదములు 51, 52, 54, 55 మరియు 56లలోని నిబంధనల నుండి మినహాయించడం జరిగింది.

(ఎ) అత్యవసర మరమ్మత్తులలో నిమగ్నులైన పనివారు;

(బి) ఫ్యాక్టరీ సాధారణ పనికి నిబంధించబడిన పరిమితులకు వెలుపల తప్పనిసరిగా నెరవేర్చవలసి ఉన్న ముందుగా సిద్ధంగా ఉంచవలసిన లేదా మెప్పును తెలియజేయు స్వభావము గల పనిలో నిమగ్నమైన పనివారు;

(సి) 55వ పరిచ్ఛేదము ద్వారా లేదా దాని క్రింద కోరబడిన విరామ అంతరాయములకు మించిన, సాధారణంగా కర్తవ్య నిర్వహణలో వారు పనిచేయని సమయములో విడిచి, విడిచివచ్చెడు అంతరాయములలో తప్పనిసరిగా చేయవలసి ఉండునట్టి పనిలో నిమగ్నమైన పనివారు;

(డి) నిరంతరాయంగా కొనసాగించవలసి ఉండునట్టి సాంకేతిక కారణాలపై ఏదేని పనిలో నిమగ్నమైన పనివారు;

(ఇ) ప్రతి దినము తప్పని సరిగా చేయవలసి ఉండునట్టి లేదా ప్రధానంగా సరఫరా చేయవలసి ఉండునట్టి వస్తువులను చేయుటలో లేదా సరఫరా చేయుటలో నిమగ్నమైన పనివారు;

(ఎఫ్) నిర్ధారిత సమయములలో తప్ప కొనసాగించలేని తయారీ ప్రక్రియలో నిమగ్నులైన పనివారు;

(జి) సహజ సిద్ధమైన శక్తులు క్రమ విరుద్ధముగా పనిచేయుటపై ఆధారపడిన సమయములలో తప్ప, తయారీ ప్రక్రియలో నిమగ్నులైన పనివారు;

(హెచ్)ఇంజను-గదులు లేదా బాయిలరు - గృహములు లేదా పవరు-ప్లాంటు లేదా ప్రసార యంత్రముల పనిలో నిమగ్నులైన పనివారు;

(ఐ) యంత్రములు చెడిపోయినందువలన పనిలేకుండా ఉండిపోయినపుడు, వార్తా పత్రికల ముద్రణలో నిమగ్నులైన పనివారు;

**విశదీకరణ :** ఈ ఖండములోని "వార్తా పత్రికలు" అను పదబంధము, ప్రెస్సు మరియు పుస్తకముల రిజిస్ట్రీకరణ చట్టము, 1867 (1867లోని 25వ చట్టము)లో దానికి ఒసగబడిన అర్థమును కలిగి ఉండును;

(జె) రైల్వే వ్యాగనులు, లేదా లారీలు లేదా ట్రక్కులలో సరుకు ఎక్కించు లేదా సరుకును దింపు పనిలో నిమగ్నులైన పనివారు;

(కె) జాతీయ ప్రాముఖ్యము గల పనిగా రాష్ట్ర ప్రభుత్వముచే ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచించబడిన ఏదేని పనిలో నిమగ్నులైన పనివారు;

(ఎల్) ప్రత్యేక ఆర్థిక మండళ్లు మరియు ఎగుమతి ప్రోత్సాహక మండళ్లలో ఏర్పాటు చేయబడిన ఫ్యాక్టరీలలోని ఏదేని పనిలో నిమగ్నులైన పనివారు.

(3) తప్పనిసరి పని వత్తిడిని తట్టుకునేందుకు ఫ్యాక్టరీ లేదా ఫ్యాక్టరీలను మినహాయించవలెనను ఆధారంపై, ఏదేని ఫ్యాక్టరీ లేదా గ్రూపు లేదా తరగతి లేదా వివరణ గల ఫ్యాక్టరీలలో పనిచేసే ఎవరేని లేదా అందరు వయోజన పనివారలను పరిచ్ఛేదములు 51, 52, 54, 55 మరియు 56ల యొక్క ఏవేని లేదా అన్ని నిబంధనల నుండి, అది లేదా ఆయన ఆవశ్యకమని భావించునట్టి షరతులపై రాష్ట్ర ప్రభుత్వము లేదా రాష్ట్ర ప్రభుత్వ అనుదేశములకు లోబడి ముఖ్య ఇన్‌స్పెక్టరు వ్రాతపూర్వకమైన ఉత్తరువు ద్వారా మినహాయించవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదములు (2) మరియు (3)ల క్రింద మంజూరు చేయబడిన మినహాయింపు, ఈ క్రింది షరతులకు లోబడి ఉండవలెను, అవేవనగా,-

(ఎ) ఏదేని దినములో ఓవరు టైముతో సహా మొత్తము పని గంటల సంఖ్య పన్నెండుకు మించరాదు;

(బి) విరామ అంతరాయములతో సహా ఏదేని ఒక దినములో మొత్తము పని గంటల సంఖ్య పదమూడుకు మించరాదు;

(సి) ఓవరు టైముతో సహా ఏదేని వారములో మొత్తము పని గంటల సంఖ్య అరవై రెండుకు మించరాదు;

(డి) ఒకే దఫాగా ఏడు దినములకు మించి ఓవరు టైము పనిచేయుటకు ఏ పనివానిని గాని అనుమతించరాదు;

(ఇ) ఏదేని మాసములో మొత్తము ఓవరు టైము పని గంటల సంఖ్య యాభైకి మించరాదు.

**విశదీకరణ :** ఈ ఖండము ప్రయోజనము నిమిత్తము 'మాసము' అనగా కేలెండరు మాసము అని అర్థము'.

(2). ఉప-పరిచ్ఛేదము (5)ను వదిలి వేయవలెను.

3. ప్రధాన చట్టము యొక్క 65వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదములు (2) మరియు (3)లను వదిలివేయవలెను. 65వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టము యొక్క 66వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (బి)లో ప్రస్తుతమున్న వినాయింపునకు బదులు, ఈ క్రింది వినాయింపులను ఉంచవలెను, అవేవనగా:- 66వ పరిచ్ఛేదమునకు సవరణ.

"అయితే, రాష్ట్ర ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడునట్టి తగినంత రక్షణ, భద్రత చర్యలు మరియు ఇతర రక్షణ చర్యలు సమకూర్చబడిన ఏదేని ఫ్యాక్టరీలో రాత్రి 7.00 గంటలు మరియు ఉదయం 6.00 గంటల మధ్య పని చేయుటకు మహిళా పనివారిని అనుమతించవచ్చును లేదా కోరవచ్చును. రక్షణ, భద్రత చర్యలలో నైట్ క్రెచెస్ మరియు మహిళలకు మరుగుదొడ్లు మరియు వారి యొక్క గోప్యతకు, హోదాకు, గౌరవమునకు తగినంత రక్షణ, లైంగిక వేధింపుల నుండి రక్షణ మరియు ఫ్యాక్టరీ ఆవరణ మరియు వారు నివసించే వసతికి మధ్య వారికి రవాణా సదుపాయములు చేరి యుండును.

అంతేకాక, ఆమె ప్రసవించడానికి ముందు మరియు ఆ తరువాత పదహారు వారముల కాలావధిలో రాత్రి 7.00 గంటలు మరియు ఉదయం 6.00 గంటల మధ్య ఏ మహిళా పనివారిని పనిచేయుటకు అనుమతించరాదు. ఇందులో ప్రసవ సమయానికి ముందు కనీసము ఎనిమిది వారముల కాలావధి చేరి ఉంటుంది. మరియు మహిళా పనివారు లేదా ఆమె బిడ్డ ఆరోగ్యపరంగా అవసరమని వైద్య ధ్రువపత్రములో నిర్దిష్టపరచబడిన ఏదేని అదనపు కాలావధి ఉన్నచో అది కూడా చేరియుండును.".

## ఉద్దేశాలు - కారణాలు

ఫ్యాక్టరీలలో పనిచేయు కార్మికులకు రక్షణ, ఆరోగ్యం మరియు సంక్షేమంను చేకూర్చే ఉద్దేశంతో 1948లో ఫ్యాక్టరీల చట్టమును శాసనము చేయడం జరిగింది. సదరు చట్టాన్ని 1949, 1950, 1951, 1954, 1970, 1976 సంవత్సరములలో సవరించడం జరిగినది. మరియు చిట్ట చివరగా 1987లోనూ సవరించడమైనది.

ఆఖరి సవరణ చేసిన నాటినుండి గడచిన ఇరవై సంవత్సరాలుగా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. తయారీ విధానాలలో మార్పులు మరియు కొత్త సాంకేతిక పరిజ్ఞానాల ఉద్భవన, ఉద్యోగ కల్పనలో జనాభా సంబంధ పద్ధతిలో మార్పులు, అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ సాంప్రదాయముల ఆమోదం, న్యాయ సంబంధిత నిర్ణయాలు, పరిశ్రమ నుండి డిమాండు వివిధ కమిటీల సిఫారసులు మొదలైనవి వీటిలో ఉన్నాయి.

అట్టి మార్పులను అమలుపరచడానికి గాను, సదరు చట్టములోని 64 మరియు 65 పరిచ్ఛేదములకు ప్రస్తుతం ప్రతిపాదించిన సవరణలతో సహా ఒక సమగ్రమైన ఫ్యాక్టరీల (సవరణ) బిల్లు, 2014ను 7, ఆగస్టు 2014న లోక్‌సభలో ప్రవేశపెట్టడం జరిగినది. సదరు బిల్లును కార్మిక వర్గంపై శాఖా సంబంధిత పార్లమెంటు స్థాయీ సంఘానికి పరిశీలనకై పంపించడం జరిగింది. అది సదరు బిల్లుపై తన నివేదికను 22 డిసెంబరు, 2014న పార్లమెంటుకు సమర్పించినది. అది పరిశీలనలో ఉన్నది. ఫ్యాక్టరీల చట్టము, 1948లోని 64 మరియు 65 పరిచ్ఛేదములకు ప్రతిపాదించిన సవరణలతో సహా ఫ్యాక్టరీల (సవరణ) బిల్లు, 2016ను లోక్‌సభలో ప్రవేశపెట్టడం జరిగినది.

పై బిల్లును పార్లమెంటులో పరిశీలించి, ఆమోదించుటకు మరి కొంత సమయం తీసుకోనున్నందున, తయారీ రంగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతోను మరియు ఉపాధి అవకాశాలను పెంచడానికై సులభతర వ్యాపారానికి వీలు కల్పించడానికి గాను, అదనపు కాలంపై మొత్తం పని గంటల సంఖ్యను పెంచడానికై ఫ్యాక్టరీల చట్టము, 1948లోని 64 మరియు 65 పరిచ్ఛేదములను సవరించుటకు నిర్ణయించడమైనది.

సరిపడినంత రక్షణ, భద్రతా చర్యలు మరియు రక్షణలతో రాత్రి షిఫ్టులలో పనిచేయు మహిళా పనివారల కొరకు నిబంధించుటకై ఫ్యాక్టరీల చట్టము, 1948లోని 66వ పరిచ్ఛేదమును కూడా సవరించాలని నిర్ణయించడం జరిగినది.

ఇతర విషయాలతో పాటు, ఫ్యాక్టరీల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2019 ముఖ్య లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

(ఎ) 64వ పరిచ్ఛేదము క్రింద అదనపు గంటల పరిమితిని మూడు మాసములకు ఏభై గంటల ప్రస్తుత పరిమితి నుండి నెలకు ఏభై గంటలకు పెంచుట;

(బి) మినహాయించబడిన ఫ్యాక్టరీల ప్రకటిత ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వము తొలగించుట;

(సి) ఒకే విధంగా ఉండేటట్లు చూడడానికై, 64వ పరిచ్ఛేదము మరియు 65వ పరిచ్ఛేదమునకు అసాధారణ పని ఒత్తిడి నిబంధనను తీసుకురావడము;

(డి) మహిళా కార్మికులకు రాత్రి 7 గం॥ నుండి ఉదయం 6 గం॥ మధ్య పనిచేయుటకు అనుమతించుట, రాత్రి పనిచేసే మహిళా పనివారలకు కొన్ని రక్షణలను కల్పించుట.

ఈ బిల్లు పై లక్ష్యాలను సాధించడానికి ఉద్దేశిస్తున్నది.

**పితాని సత్యనారాయణ,**
కార్మిక ఉపాధి శిక్షణ మరియు
కర్మాగారముల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఫ్యాక్టరీల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2019ని రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, గవర్నరు, భారత సంవిధానము యొక్క 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము ప్రత్యేకించవలెను.

**పితాని సత్యనారాయణ,**
కార్మిక ఉపాధి శిక్షణ మరియు
కర్మాగారముల శాఖ మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

---x---

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.